17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
**అనంతపురం | శ్రీ సత్యసాయి**
శుక్రవారం | 17 మే 2024 | పేజీలు 8

# స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత

## జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

### జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూమ్‌ల తనిఖీ



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల దృష్ట్యా జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) పేర్కొన్నారు. గురువారం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను రోజువారి తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఎన్టీయూలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలు అత్యంత పకడ్బందీగా ఉండాలన్నారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. భద్రతా చర్యల్లో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




పేద రోగుల వసతుల కల్పనపై అధికారుల చిన్న చూపు ఎందుకు ?

ఉన్నతాధికారుల కనుసన్నలలోనే వ్యవహారం

పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు

నిల్వ మాంసంతోనే వంటకాలు...

డిమాండ్ పెరగడంతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బిర్యాని కేంద్రాలు...

లైసెన్స్ లు లేకుండానే వ్యాపారాలు

నూనె.. నెయ్యి.. రంగుల నాణ్యత పై అనుమానాలు...

ఫుడ్ సేఫ్టీ అధికారులకు చెలగాటం... బిర్యానీ ప్రియులకు ప్రాణ సంకటం...

నాన్ వెజ్ వంటకాల్లో రారాజు బిర్యాని. చికెన్ బిర్యాని కావచ్చు.. మటన్ బిర్యానీ కావచ్చు.. ఏదైనా.. లొట్టలేసుకొని లాగించేస్తారు బిర్యాని ప్రియులు. బిర్యానీ పై వారికి ఉన్న మక్కువే అనేక బిర్యాని కేంద్రాల నిర్వాహకులకు కాసులు కురిపిస్తోంది.

03 పేజీలో




ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను నీరు గారుస్తున్నది ఎవరు....?

నగరంలోని పెద్ద ఆసుపత్రి ఇది కేవలం పేరుకు మాత్రమే... ఇటీవల అంగరంగ వైభవంగా నిబంధనలకు పాతరేసి ఓపిని ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం రోగులకు వారి సహాయకులకు అందించాల్సిన కనీస వసతులను కూడా పాటించకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులు ఎవరు... ఇది ప్రస్తుతం ఆసుపత్రికి వస్తున్న ప్రతి ఒక్క రోగి అడుగుతున్న ప్రశ్న... దీనికి సమాధానం చెప్పాల్సిన అధికారులు కేవలం తప్పు తమది కాదని తమది కాదంటూ ఎవరికివారు చేతులు దులుపుకుంటున్నారు. ఏకంగా గురువారం ఆసుపత్రికి చెందిన పలు శాఖలకు చెందిన వైద్యులు గుట్టు చప్పుడు కాకుండా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

n అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ -

తప్పు తమది కాదని నిబంధనల ప్రకారం ఏర్పాటు చేస్తామంటే ఒక అధికారి దానిని పూర్తిగా అడ్డుకున్నారని దీంతో తాము చేతులెత్తేసామంటూ ఒకరిపై ఒకరు నిందలు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఎంతో ఆదర్శంగా పేదలకు ప్రాణభిక్ష పట్టే వైద్యులుగా చలామణి అవుతున్న వైద్య రంగానికి చెందిన ప్రముఖులు ఇలా నీచపు వ్యవహారం చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా

03



స్ట్రాంగ్ రూములను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

### స్ట్రాంగ్ రూం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్

**హిందూపురం మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు,20-హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను ఆయా స్ట్రాంగ్ రూములకు చేర్చి మూడంచెల భద్రతను పటిష్టం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. గురువారం మధ్యాహ్నం హిందూపురం పట్టణ సమీపంలో బిట్ కళాశాల అదేవిధంగా లేపాక్షి చోళ సముద్రం వద్దనున్న డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూముల వద్ద ప్రస్తుత పరిస్థితులను, భద్రత చర్యలను , విధులు నిర్వర్తిస్తున్న వారి పనితీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం కౌంటింగ్‌ల ప్రక్రియను రెండు కేంద్రాల్లో చేపట్టినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ల్లో ఈవీఎంలను ఉంచి మూడంచెల భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు, రెండో అంచెలో ఆర్మ్ డ్ రిజర్వు పోలీ సులు, మూడో అంచెలో స్థానిక పోలీసులు 24 గం టల పాటు రక్షణగా ఉండేలా ఏర్పాటు చేశారు. వీరితో పాటు కంట్రోల్ యూనిట్లను నిరంతరం పర్య వేక్షించేందుకు సీసీ కెమెరాలు అమర్చారు. భద్రత వ్యవస్థ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో డీఎస్పీ స్థాయి అధికారులు ఇతర పోలీస్ ఉద్యోగ సిబ్బంది ఆధ్వర్యంలో 24 గంటలు విధులు ఆ కౌంటింగ్ సెంటర్ల లో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అనంతరం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన తర్వాత సంబంధిత ఆర్.ఓ.లకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలను ఎవరు కూడా అతిక్రమించరాదని కౌంటింగ్ సెంటర్‌ల ప్రాంతాల లో 144 సెక్షన్ అమల్లో ఉందని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా కౌంటింగ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న

మిగతా 04 ▸▸

రాష్ట్రంలో ఎక్కడా లేని కొత్త నిబంధన అనంతలో..!!

04

**ఏమిటి దౌర్భాగ్యం**

అనారోగ్యం పాలవుతున్న ప్రజలు వృద్ధులు, చిన్నపిల్లలు

04

**పచ్చ నీళ్ల బదులు శుద్ధమైన నీళ్లు వదలాలి**

# అనంతపురం ఎస్పీ, డీఎస్పీ సస్పెన్షన్

### ఉత్తర్వులు జారీ చేసిన ఈసీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**



అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, తాడిపత్రి డీఎస్పీని సస్పెండ్ చేస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న ఘర్షణలకు సంబంధించి వారిని బాధ్యులను చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. జిల్లాలోని తాడిపత్రిలో చోటు చేసుకున్న ఘర్షణలకు సంబంధించి చర్యలలో భాగంగా ఆయనను సస్పెండ్ చేశారు. అదేవిధంగా అనంతపురం పలనాడు తిరుపతి జిల్లాలకు చెందిన 12 మంది సబర్డినేట్ ఉద్యోగులను కూడా బాధ్యులను చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అంశానికి సంబంధించి తదుపరి విచారణ కూడా చేపట్టి వారిపై చర్యలకు సంబంధించిన ఉత్తర్వులు ఈసి విడుదల చేసింది. దీంతో జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలు గతంలో ఎన్నడు లేని విధంగా చోటు చేసుకున్నాయి.

## దాసరి కిరణ్‌కు టిడిపి నాయకుల పరామర్శ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తాడిపత్రిలో ఎన్నికల అనంతరం జరిగిన ఘర్షణలో డి.ఎస్.పి చైతన్య పర్యవేక్షణలో విచక్షణా రహితంగా దాడికి గురై అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జెసి ప్రభాకర్ రెడ్డి అనుచరుడు దాసరి కిరణ్ ను గురువారం టిడిపి నాయకులు పరామర్శించారు. మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆలం నరసానాయుడు టి.ఎన్.టి.యు.సి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పోతుల లక్ష్మి నరసింహులు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజే నాగరాజు, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి నరసింహ , నాయీ బ్రాహ్మణ నగర అధ్యక్షుడు కడియాల కొండ తదితరులు పరామర్శించి దాసరి కిరణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను వారు కోరారు. తాడిపత్రిలో వైసిపి నాయకులు విచక్షణారహితంగా దాడి చేసి దాసరి కిరణ్ ను హతమార్చాలని ప్రయత్నించారని విమర్శించారు. దాడి చేసిన వైసిపి నాయకులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నీ గురువారం మండల



వైద్యాధికారులు డా. ఆర్. కీర్తన, డా. నవీన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెల 16 వ తేదీ న జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.డెంగ్యూ జ్వరం అతి సాధారణ జ్వరం మాత్రమే భయపడవలసిన పని లేదన్నారు..ఈ వ్యాధి మంచి నీటిలో పెరిగే ఏడెస్ దోమ కుట్టడం ద్వారా ఒకరి నుండి ఒకరికి వస్తుందన్నారు.లక్షణాలు కండ్ల నొప్పి శరీరం పై చిన్నపాటి దద్దుర్లు వస్తాయి కీళ్ళ నొప్పులుతో కూడిన తీవ్ర జ్వరం వస్తుందన్నారు.ఒక్కోసారి ఈ వ్యాధి అపస్మారక స్థితి ప్రమాద స్థాయికి చేరడాన్ని డెంగ్యూ షాక్ సింద్రోమ్ అని పిలుస్తారు.ఈ వ్యాధి నివారణకు అందరూ ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే గా పాటించడం ఇంటి పైన ఉంటే నీళ్ళు ట్యాంక్ లు ఇంటి పరిసరాల్లో ఉంటే నీటి కుండలు నీటి తొట్టెలు మీద మూతలు కప్పి ఉంచడం, పనికి రాని రబ్బరు టైర్లు కూలర్లు లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ లక్ష్మి నారాయణమ్మ సూపర్వైజర్లు విజయలక్ష్మి, ఎస్. రాము, ఫార్మసిస్ట్ బాబూరావు, ల్యాబ్ టెక్నీషియన్ హరి, స్టాఫ్ నర్సు రేష్మ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులకు

## గౌరవ వేతనం చెల్లించాలి...

### ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధుల్లో క్రియాశీలకంగా పాల్గొన్న సెక్టర్, ఇతర అధికారులకు ఒక నెల గ్రాస్ శాలరీని గౌరవ వేతనంగా ఇవ్వాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర కోరారు. ఎన్నికలలో విజయవంతంగా నిర్వహించేందుకు రాత్రింబవళ్లు సమర్థవంతంగా కష్టం పనిచేసిన ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



### దివ్యాంగ విద్యార్థులకు

## నిత్య సురభి ట్రస్ట్ చేయూత

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మలమురళి సాయం అందించారు. వికలాంగుల బాలుర వసతి గృహము హెచ్.ఎల్.సి. కెనాల్, అనంతపురం. హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు సమక్షంలో విద్యార్థులు కే. మహంతిష్, పి. ఈ. రమేష్, డి. వెంకటాద్రి నాయుడు, కె. ఎర్రి స్వామి వీరందరూ గ్రూప్-2 పరీక్షలలో ప్రిలిమ్స్ పాస్ అయ్యారు. మెయిన్ ఎగ్జామ్స్ కోసం చదువు కుంటున్నారు. వీరికి గ్రూప్-2 మెయిన్స్ ప్రిపేర్ అవడానికి పుస్తకములు, మెటీరియల్స్ పరీక్ష రుసుమును నలుగురు విద్యార్థులకు అందించారు. అలాగే ఒక బియ్యం ప్యాకెట్, అనురాధ మేడం సహకారంతో ఈ కార్యక్రమం చేశామన్నారు. ఈ విద్యార్థులందరూ తమ లోపాన్ని అధిగమించి గ్రూప్-2లో ఉత్తీర్ణత పొందడం ఎంతో మెచ్చుకోదగ్గ విషయం. ట్రస్టు తరపున వీరిని అభినందిస్తూ వీరిని



ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమం చేయడం తమకెంతో సంతోషంగా ఉందని నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి ఈ కార్యక్రమం చేసినందుకు ట్రస్ట్ వారిని అభినందించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### రెండవ రోజు కొనసాగిన

## వేసవి శిక్షణ శిబిరాలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పౌర శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయాలలో వేసవి శిక్షణ శిబిరాలు కార్యక్రమం రెండవ రోజు గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు రెండవ రోజు ఘనంగా నిర్వహించడమైనది. గురువారం వేసవి శిక్షణ శిబిరాలు రెండవ రోజు కార్యక్రమంలో ప్రముఖ సుప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధరన్‌చే చక్కని చిత్రాలను వేయుటలో మెలకువలను నేర్పించడం జరిగింది. అదేవిధంగా డాన్స్ మాస్టర్ రమేష్‌చే పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సంగీతము నటనలో శిక్షణను ఇప్పించడమైనది. మరియు గ్రంథాలయము నందు క్యారమ్ బోర్డు ఏర్పాటు చేసి పిల్లలకు వినోదాన్ని కల్పించడమైనది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత, సి రాము, రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉండండి...

### అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండండి

### ఇటుకలపల్లి సి.ఐ నరేంద్ర రెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అల్లర్లు, గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఎస్సై మునీర్ అహ్మద్ తో కలిసి ఆత్మకూరు మండలం తలుపూరు గ్రామానికి వెళ్లారు. అక్కడ ప్రజలతో సమావేశమై గ్రామాలలో ప్రశాంతత లోపించకుండా అందరూ సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నారు. అందరూ స్నేహపూర్వకంగా మెలగాలన్నారు.

## శనివారం ఉదయం 7నుండి 3వరకు విద్యుత్ సరఫరా బంద్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రేపు అనగా శనివారం గుంతకల్లు ఉప కేంద్రం నందు మరమత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరా కసాపురం ఉపకేంద్రం, ఆదర్శ్ నగర్ ఉపకేంద్రం, పికె చెరువు ఉపకేంద్రం, నాగసముద్రం ఉప కేంద్రం మరియు వజ్రకరూరు మండలం యందు ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 03.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, కావున పట్టణ, గ్రామీణ మరియు వ్యవసాయ వినియోగదారులు సహకరించవలసిందిగా ఎపిఎస్‌పిడిసిఎల్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ రంగస్వామి కోరడం జరిగింది.



## వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పరామర్శ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలో వైఎస్సార్సీపీకి చెందిన డీలర్ వెంకటేశులు ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా తిరిగి వచ్చారు. శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, పార్టీ మండల ఇంచార్జ్ రమణారెడ్డి, జడ్పీటీసీ నీలం భాస్కర్, ఎంపీటీసీ ఎల్లయ్య గారి శివారెడ్డి , సర్పంచు సద్దా రమేష్ , మాజీ సర్పంచ్ కాటమయ్య, పార్టీ నాయకులు ఆయనను పరామర్శించారు.ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## 24 నుంచి జూన్ 3 వరకు ఎస్ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈనెల 24వ తేదీ నుంచి జూన్ మూడవ తేదీ వరకు ఎస్ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. 24న ఫస్ట్ లాంగ్వేజ్, 25న సెకండ్ లాంగ్వేజ్, 27న ఇంగ్లీష్, 28 మ్యాథమెటిక్స్, 29న ఫిజికల్ సైన్స్, 30న బయాలజికల్ సైన్స్, 31న సోషల్ స్టడీస్ పరీక్షలను నిర్వహించనున్నారు. జూన్ 1 మూడవ తేదీల్లో ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

## కైరేవు గ్రామంలో ఎలుగు బంటి హల్ చల్

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం కైరేవు గ్రామంలో ఎలుగు బంటి హల్ చల్ చేస్తున్న సంఘటన చోటు చేసుకుంది. పొలంలో గురువారం ఉదయం పనిచేస్తున్న ఇద్దరి రైతులు మీద దాడి చేసినట్టు సమాచారం తెలుసుకొన్న ఓఫ్‌బిఓ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని, వన్యమృగాలా దాడులు పట్ల ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు.



## నేడు బెలుగుప్ప గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మరియు రథోత్సవం

### రెండు రోజులపాటు ఆశ్రమంలో కార్యక్రమాలు





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ నవమి, దశమి శుక్రవారం నుండి శనివారం వరకు బెలుగుప్ప గ్రామం నందు వెలసిన శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు స్వామివారి ఆరాధన మహెూత్సవము వైభవంగా నిర్వహించబడును. కార్యక్రమం వివరములు శుక్రవారం ఉదయం 6గంటల నుండి స్వామివారికి అభిషేకం (ఆరాధన) పూజ అలంకారం మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 6గంటల నుండి స్వామివారికి పూజా కార్యక్రమం మంగళహారతి 7 గంటల నుండి భజన కార్యక్రమం మరియు నారాయణ సేవ 8:00 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. శనివారం (రథోత్సవం) ఉదయం 8గంటలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం, దేవనాండి పూజ, పంచగవ్య, ఆరాధన, రక్షాబంధనం, ఆచార్యాది, ఋత్వక్వరణం, నవగ్రహపూజ, ప్రధానకలశ స్థాపన నూతనంగా చేయించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి, గోవిందమ్మ అమ్మవారి, విగ్రహాలకు పంచగవ్య అభిషేకం, పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, నేత్రోన్మిలనం, పూజా కార్యక్రమం నిర్వహించబడును. 10:30 నుండి రథం దగ్గర నూతన రథాంగా ప్రకరణ, హెూమము, రథబలి, పూర్ణహుతి జరుగును. 12 గంటల నుండి నారాయణ సేవ (అన్నదాన) కార్యక్రమం నిర్వహించబడును. మధ్యాహ్నం 3:02 నిమిషాలకు శుభ ఏకాదశి గడియలు నందు రథం పురవీధుల నుండి ఊరేగింపు నిర్వహించబడును. కావున భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలయునని పీఠాధిపతులు శ్రీ ఈశ్వర స్వామి తెలిపారు.

## పెన్నహెూబిలం హుండీల ఆదాయం రూ.22 లక్షల 84వేలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఆలయ అధికారి కె విజయ్ కుమార్ తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను ఉదయం నుంచి లెక్కించినట్లు చెప్పారు. 127 రోజుల్లో భక్తులు స్వామివారికి నగదు రూపంలో ఆరు శాశ్వత హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించగా ఆలయానికి రూ.22,84,123లు ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారిగా నార్పల సమూహ ఆలయ కార్యనిర్వాహణాధికారి జి. రంగస్వామి నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది ఏ అయూబ్ భాష, శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే వైద్య ఆరోగ్య సిబ్బంది లక్ష్యమని జిల్లా వైద్య టాస్క్ ఫోర్స్ కంటి స్టాటిస్టికల్ అధికారి గోవింద్ గౌడ్ తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాం పల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్ హెచ్ ఎం జరీనా, డి పి హెచ్ ఎన్ ఓ హేమలత, తరిమెల సి హెచ్ ఓ గంగాధర్ తో కలిసి జిల్లా వైద్య టాస్క్ ఫోర్స్ కమిటీ స్టాటిస్టికల్ అధికారి గోవిందు గౌడ్ పలు రికార్డులను తనిఖీ చేశారు. అక్కడ గ్రామస్తులకు అందించే వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడం మన వంతు బాధ్యతగా భావించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్దార్ వలి, ఆరోగ్య విస్తరణాధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, సుశీల, ఏఎన్ఎం వనజ్యోతి, ఎం ఎల్ హెచ్ పి బాల చౌడేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎందుకీ నిర్లక్ష్యం...

▸▸ మొదటి పేజీ తరువాయి

అని ప్రతి ఒక్కరూ వారి నీచపు పనులకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జరిగిన తప్పును కప్పిపుచ్చుకోకుండా కనీసం ఎలాంటి సౌకర్యాలను కల్పిస్తామని చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో వారు నిలిచారు.

### రహస్యంగా సమావేశం

సూర్య కథనంతో ఒక్కసారిగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అలజడి నెలకొంది. ఏకంగా సంబంధిత అధికారులు గుడ్డు చప్పుడు కాకుండా రహస్యంగా ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అసలు ఈ వ్యవహారం బయటికి ఎలా వెళ్ళింది అంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రజారోగ్యానికి చేపట్టాల్సిన చర్యల గురించి భూసగుచ్చినట్లుగా కథనాలు రాసినందుకు సమాచారాన్ని ఎలా చేరవేశారు అంటూ ఒకరిపై ఒకరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసుకున్నారు. జరిగిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకోకుండా అసలు ఏమీ జరగలేదంటూ దీనికి సంబంధించి ఆసుపత్రికి సంబంధంలేని వ్యక్తులను కూడా ఇందులో భాగస్వామ్యులను చేసి వారి ద్వారా రాయబారం నడపాలని చూస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకు కొత్త కొత్త వ్యూహాలను కూడా వారు రూపొందిస్తున్నారు.

### పేదల ప్రాణం అంటే అలుస...

కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్యాన్ని అందించేందుకు పెద్ద హృదయంతో కార్యక్రమాలను చేపడుతోంది. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న కొందరు వైద్యులు దానిని తప్పుదోవ పట్టించాలని ప్రభుత్వాలనే దోషులుగా నిలబెట్టాలనే ఉద్దేశంతో రోగులకు అందించాల్సిన వసతులలో అరకొరగా ఏర్పాటు చేసి తమ పబ్బం



గడుపుకుంటున్నారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే దానిని ప్రభుత్వాల మీదికి నెట్టేసి వీరు మానసిక సంతృప్తిని చెందుతున్నారు. ఇలాంటి వారి వల్ల ఇబ్బందులు పడుతున్న రోగులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. కనీస సౌకర్యాలను కల్పించేందుకు అధికార యంత్రాంగం ఎందుకు ముందుకు రావడం లేదంటూ అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కానీ వాటికి సమాధానం చెప్పాల్సిన అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తుండడంతో సమస్య మరింత జటిలం అవుతోంది. వారు ఎలాంటి తప్పు చేయలేదని తమకు తాము అత్యంత పరిశుద్ధులుగా సర్టిఫికెట్లు అందించుకుంటూ తమ కార్యక్రమాలను గుట్టు చప్పుడు కాకుండా చేసేస్తున్నారు.

## వడదెబ్బతో ప్రాణాలు పోతున్నాయి

నాది ఆత్మకూరు మండలంలోని బి యాలేరు గ్రామం. గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తన కోడలను పిలుచుకొని వచ్చాను. ఆమె బాలింత. ఆమె ఓపి టికెట్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఓపి కేంద్రానికి వెళ్లి కళ్ళు తిరిగి పడిపోయే పరిస్థితి నెలకొంది. అక్కడే ఉంటే ఆమె సొమ్మసిల్లి పడిపోతుందని తాను క్యూ లైన్ లో నిలబడి ఆమెను చెట్టు కిందకు వెళ్ళమని తెలిపాను. తాను ఎలాంటి చదువు చదువుకోలేదని తనకు



అర్థమైనట్లుగా ఆసుపత్రిలోని వైద్యులకు అర్థం కాదా అంటూ ప్రశ్నించాడు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులకు రోగులు పడుతున్న ఇబ్బందులను వివరించాడు.

• పాండురంగ, బి యాలేరు

## బిర్యానీతో జరభద్రం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

అనంత నగరంలో పేరెన్నిక గన్న పెద్ద హెూటల్లో మొదలు చిన్నచిన్న హెూటలలో కూడా లభించే నాన్ వెజ్ వంటకం బిర్యాని. డిమాండ్ పెరగడంతో పుట్టగొడుగుల్లా బిర్యానీ కేంద్రాలు పుట్టుకొస్తున్నాయి. ఏ హెూటల్ నిర్వహించాలన్న మరి ముఖ్యంగా నాన్ వెజ్ వంటకాలను అందించే హెూటల్ ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా లైసెన్స్ ఉండి తీరాల్సిందే. మరి అనంతనగరంలో 150 కి పైగా ఉన్న బిర్యాని హెూటళ్లకు ఎన్నింటికి అనుమతులు ఉన్నాయన్నది ప్రశ్నార్థకం.

### నిల్వ మాంసంతోనే వంటకాలు..

అనంత నగరంలో లభిస్తున్న బిర్యానీ లో మాంసం నాణ్యత ఎప్పుడు అనుమానాస్పదమే. పెద్ద హెూటల్లో మొదలు చిన్న హెూటల్ వరకు నిల్వ మాంసం తోనే వడ్డెన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముందుగానే ఆర్డర్ చేసిన చికెన్ లేదా మటన్ తో మాస్టర్ ఒకసారి వండి వెళ్లిన తర్వాత ఆ బిర్యాని అయిపోయే వరకు రాత్రి అయినా మరుసటి రోజు అయినా ఫ్రిజ్ లో పెట్టి ఆర్డర్ చేయగానే అప్పటికప్పుడు వేడి చేసి ఇచ్చేస్తున్నారు. నిల్వ మాంసం తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని వైద్యులు అంటున్నారు. ప్రధానంగా జీర్ణ కోస సమస్యతో పాటు అనేక సైడ్ ఎఫెక్ట్స్ ఉత్పన్నం అవుతాయని తేడా వస్తే నిల్వ మాంసం క్యాన్సర్ కారకానికి కూడా కారణమవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### నూనె.. నెయ్యి.. రంగుల నాణ్యత పై అనుమానాలు..

బిర్యానీ పై ఉన్న మక్కువతో లాగించాలనుకునే భోజన ప్రియులకు అనంతనగరంలో లభిస్తున్న బిర్యాని లో వాడుతున్న నూనె.. నెయ్యి రంగుల నాణ్యత పై అనుమానాలు లేకపోలేదు. నాణ్యమైన నూనె.. నెయ్యి వాడాల్సి ఉన్నా... నాణ్యమైన నూనె.. ఖరీదైన నెయ్యి వాడితే తమకేమీ గిట్టుబాటు అవుతుందన్న ఉద్దేశంతో నాసిరకం బ్రాండ్ల నూనె.. కల్తీ నెయ్యి వాడేస్తున్నారు. బిర్యానీ ఆకర్షణీయంగా కనిపించేందుకు రంగురంగుల ఫుడ్ కలర్స్ ను మోతాదుకు మించి వాడడం కూడా ఆరోగ్యానికి హానికరమే అని వైద్యులు సెలవిస్తున్నారు. నాసిరకం నూనె.. కల్తీ నెయ్యి.. మోతాదుకు మించిన రంగుల వాడకం పట్ల జాగ్రత్తగా ఉండకపోతే మూల్యం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### ఫుడ్ సేఫ్టీ అధికారులకు చెలగాటం.. బిర్యానీ ప్రియులకు ప్రాణ సంకటం..

ప్రతి హెూటల్ కు తప్పనిసరిగా లైసెన్స్ ఉండే విధంగా.. ఆ హెూటల్ లో లభించే ఆహారం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారుల ఉదాసీనత చూస్తుంటే ఫుడ్ సేఫ్టీ అధికారులకు చెలగాటం.. బిర్యానీ ప్రియులకు ప్రాణ సంకటం గా మారింది. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బిర్యానీ సెంటర్ల పై ఎప్పటికప్పుడు దాడులు చేస్తూ.. నూనె నెయ్యి రంగులు మాంసం నాణ్యత ను తనిఖీ చేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారా.. లేక మామూళ్ల మత్తులో జోగుతున్నారా.. ఆహార భద్రత అధికారులు సమాధానం చెప్పాలి.

## పరిసరాల పరిశుభ్రతతో...

## దోమల నివారణ సాధ్యం

### ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ఉరవకొండ గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీంతో దోమల వ్యాప్తి నివారణకు అవకాశం ఉంటుందని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ పి. వి అనికేత్, ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో దోమల నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పగలు కుట్టే డెంగ్యూ దోమ వలన



వ్యాధి సోకుతుందని ప్రజలకు సూచించారు. డెంగ్యూ వ్యాధి వైరస్ ద్వారా సోకుతుందని, వైరస్ దోమ ద్వారా జ్వరం వ్యాప్తి చెంది డెంగ్యూ వ్యాధిని కలగజేస్తుంది తెలిపారు. ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. భక్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని , డెంగ్యూ వ్యాధి లక్షణాలను, వ్యాధి నివారణ కు అనుసరించాల్సిన చర్యలు, చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ గోవిందు, హెల్త్ సూపర్వైజర్లు జి. చౌడప్ప, బి. నాగరత్న, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



▸▸ మొదటి పేజీ తరువాయి

వారు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తం గా ఉండాలని,పోలీస్ శాఖ నేతృత్వం లో గట్టి బందోబస్తు చేపట్టాలని, చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకు కూడా తావివ్వరాదన్నారు. జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూముల తనిఖీలలో భాగంగా ఈవీఎం గదులను పరిశీలించి సంబంధిత అధికారులకు సీసీ కెమెరాల పనితీరు, పోలీసు పహారా నిరంతర విద్యుత్ సరఫరా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అలాగే కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన తర్వాత విజిటర్స్ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖ, ధర్మవరం రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి, మడకశిర రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్, హిందూపురం డి ఎస్ పి కంజక్షన్, సి ఐ ఈరన్న, పెనుకొండ తహసీల్దార్ ఉదయ శంకర్, చిలమత్తూర్ తహసీల్దార్ భాగ్య లత, మడకశిర తహసీల్దార్ వెంకటేష్ ఆర్ఐఅమర్, ఎస్ఐ గోపి, తాసిల్దారులు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.






# అనంతపూర్ క్రికెట్ ప్రీమియం లీగ్

### సత్తా చాటిన అనంత రైజింగ్ స్టార్స్.. ఇండియన్ సిక్సర్స్ జట్లు

అనంతపురం విద్య మేజర్ న్యూస్

అనంత క్రీడా గ్రామం వేదికగా జరుగుతున్న అనంతపూర్ క్రికెట్ ప్రీమియం లీగ్ లో మూడో రోజు గురువారం అనంత రైజింగ్ స్టార్స్.. ఇండియన్ సిక్సర్స్ జట్లు విజేతలుగా నిలిచాయి. ఉదయం అనంత రైసింగ్ స్టార్స్ వర్సెస్ ఫ్యామిలీ క్లబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో గెలిచిన అనంత రైసింగ్ స్టార్స్ జట్టు దళిత బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 152 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. జట్టులో ప్రశాంత్ 57, కమిల్ 30, పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన తక్కువ ఫ్యామిలీ క్లబ్ జట్టు 14.2 ఓవర్లలో 83 పరుగులు మాత్రమే చేసి కుప్పకూలింది. యోగానంద 22 పరుగులు చేశాడు. 57 పరుగులు చేసిన ప్రశాంత్ కు ఏ డి సి ఏ కోశాధికారి షబ్బీర్ అహ్మద్, సంయుక్త కార్యదర్శి భీమలింగారెడ్డి, కార్యదర్శి మధు ఆచారి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

### ఇండియన్ సిక్సర్స్ జట్టు ఘనవిజయం..

దినేష్ గ్రానీటీస్ వర్సెస్ ఇండియన్ సిక్సర్స్ జట్ల మధ్య మధ్యాహ్నం జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచిన ఇండియన్ సిక్సర్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 191 పరుగుల భారీ స్కోర్ చేసింది. జట్టులో ప్రవీణ్ కుమార్ రెడ్డి 67, కేహెచ్ వీరారెడ్డి 42, సంజయ్ నాయుడు 28 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన దినేష్ గ్రానీటీస్ జట్టు ప్రారంభం నుంచి ఎక్కడ పోటీని ఇవ్వలేకపోయింది. 16.3 ఓవర్లలో బౌలర్ల దాటికి 114 పరుగులు మాత్రమే చేసి కుప్ప కూలింది. ధరణి కుమార్ 23, ఖాదర్ వలీ 22, వెంకట్ లోకేష్ 21 పరుగులు చేశారు. బౌలర్ లు వినయ్ కుమార్ 13 పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టడంతో ఇండియన్ సిక్సర్స్ జట్టు 77 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకొంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గ్రహీత ప్రవీణ్ కుమార్ కు మాజీ రంజి ప్లేయర్ ఎడిసిఏ సభ్యులు సురేష్ అవార్డును అందజేశారు. నేడు ఇండియన్ సిక్సర్స్ వర్సెస్ యునైటెడ్ ఛాంపియన్స్, దినేష్ గ్రానిటీస్ వర్సెస్ ఫ్యామిలీ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ లు జరుగుతాయని మధు ఆచారి తెలిపారు.

# పచ్చ నీళ్ల బదులు శుద్ధమైన నీళ్లు వదలాలి





**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గత రెండు మూడు నెలల నుండి పట్టణంలోని మండి బజార్, సోఫియా స్ట్రీట్, గుంత బావి వీధి, మోమీనా బాద్ అనేక వార్డులో ఈ పచ్చ నీళ్లు తాగుతున్న కారణంగా అనారోగ్యం పాలవుతున్నమని, పట్టించుకున్న నాధుడు లేదని ప్రజలు వాపోతున్నారు. వీధిలో ప్రజా ప్రతినిధులు గాని మున్సిపల్ అధికారులు గాని పట్టించుకోవడం లేదని, అనారోగ్యం పాలవుతున్న ప్రజలు వృద్ధులు, చిన్నపిల్లలు విరోచనాలతో జలుబుతో మరియు కిడ్నీలు మోకాళ్ల నొప్పులతో నడుము నొప్పులతో భుజాలు నొప్పులతూ బాధపడుతున్నారు. ఈ నీళ్లు తాగడం వల్ల హాస్పటల్ పాలవుతున్నామని, మున్సిపాలిటీ అధికారుల ఆరోగ్య కేంద్రాలు నిర్లక్ష్యంతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అనేక వార్డులో ఇదే పరిస్థితులు ఉన్నాయని, రాబోయే రోజుల్లో అన్ని వార్డులలో ప్రజలు పాదయాత్ర చేస్తూ మన మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ చేపడతామన్నామని, దీనిపై ప్రజా ఆరోగ్య అధికారులు వెంటనే పచ్చ నీళ్ల బదులు శుద్ధమైన నీళ్లు వదులుతారని, వెంటనే చర్యలు తీసుకోకపోతే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు.





## పరిటాల కుటుంబంలో

# గెలుపుపై ధీమా

### ఇంటి వద్దకు క్యూ కడుతున్న నేతలు

**పరిటాల ఇంటి వద్దకు క్యూ కట్టిన రాప్తాడు నేతలు**

**ఎవరిలో చూసినా ఆనందం.. గెలుపుపై అందరిలోనూ ధీమా**

**నేతలను ఆత్మీయంగా పలకరించిన మాజీ మంత్రి పరిటాల సునీత**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

మాజీ మంత్రి పరిటాల సునీత ఇంటి వద్దకు రాప్తాడు నియోజకవర్గ నేతలంతా క్యూ కడుతున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలపై ఎవరిలో చూసినా సంతోషం వ్యక్తమవుతోంది. ఎక్కడ చర్చించుకున్నా.. అందరిలోనూ గెలుపుపై ధీమా వ్యక్తమవుతోంది. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత ఆత్మీయంగా పలకరిస్తూ సమావేశాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయి కనిపించింది. ప్రతి ఒక్కరూ తమ గ్రామంలో జరిగిన ఎన్నికల పరిస్థితి గురించి వివరించారు. ఈసారి భారీ మెజార్టీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళి గురించి సునీత ఆరా తీశారు. పంచాయతీల వారీగా ఎంత మేర మెజారిటీ.. వస్తుందని సునీత నాయకులను అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ఆరా తీశారు. గ్రామాల్లో అంతా ఎవరి పనుల్లో వారు ఉండాలని ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా స్పందించవద్దని ఆమె సూచించారు. ఎక్కడైనా సరే ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని. మిగిలిన సమయాల్లో అందరూ సోదర భావంతో ఉండాలని సూచించారు. ఏ పార్టీ వారు కూడా మనకు శత్రువులు కాదని ఆమె అన్నారు రాజకీయంగా మాత్రమే మనకు ప్రత్యర్థులు ఉంటారని. వ్యక్తిగతంగా ఎవరు ఉండరని అన్నారు.

# ఏమిటి దౌర్భాగ్యం..?





### హౌస్ సర్జన్ లే తమ బిపి ఆపరేటర్లు, పల్స్ ఆక్సి మీటర్లు తెచ్చుకోవాల్సిందేనా..?

**రాష్ట్రంలో ఎక్కడా లేని కొత్త నిబంధన అనంతలో..!!**

**పర్యవేక్షణ కరువు అధికారుల నిర్లక్ష్యమే కారణం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు పట్టుకుంది. ఈ ఏడాది హౌస్ సర్జన్లుగా వ్యవహరిస్తున్న వారే తమ తమ విధులలో బిపి ఆపరేటర్లు, పల్స్ ఆక్సి మీటర్లను తెచ్చుకోవాల్సిందే అంటూ హుకుం జారీ చేశారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడా లేని కొత్త నిబంధన ను అనంతలో ఎందుకు ఏర్పాటు చేశారంటూ ఇక్కడి హౌస్ సర్జన్లు పెదవి విరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆసుపత్రిలోని విభాగాలలో కుప్పలు తిప్పలుగా బీపీ ఆపరేటర్లు, డిజిటల్ ఆక్సి మీటర్లు అందుబాటులో ఉన్నాయని అధికార యంత్రాంగం బదులిస్తోంది. అయితే వాటికి సంబంధించి వైద్యులు బ్యాటరీలను వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇదంతా బాగానే ఉంది అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. గతంలో క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లుగా వ్యవహరించిన కొందరు బిపి ఆపరేటర్లకు సంబంధించిన బ్యాటరీలను హుకుం జారీ చేసి క్యాజువాలిటీలో విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బందితో, అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎం.ఎన్.ఓ లతో బలవంతంగా తెప్పించే నూతన వ్యవస్థను ఏర్పాటు చేశారు. లక్షకు పైగా జీతాలు తీసుకునే వైద్యులకు వేల సంఖ్యలో జీతం తీసుకునే సాధారణ సిబ్బంది బ్యాటరీలను తీసుకో రావాలా ఉంటూ వారు తీవ్ర అసహనం వ్యక్తం చేసినప్పటికీ వారిలో ఎలాంటి మార్పు రాలేదు. వారిపై రుకుం చల్లాయిస్తూ వారి కాలాన్ని గడిపేశారు. ఇదంతా కొన్ని ఏళ్ళ కాలంగా సాగుతూనే ఉన్నతంతు. వారికి ఎదురు చెప్పలేక ఏమి చేయాలో తోచక వారు తప్పని పరిస్థితుల్లో వాటిని కొనుగోలు చేసి అందించేవారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లిన వాటికి సంబంధించి వారి ముందర ఫిర్యాదు చేయాలని వారు చెప్పడంతో ఎందుకు వచ్చిన తిప్పలు అంటూ వారు వదిలేసిన సంఘటనలు పెద్ద ఎత్తున ఉన్నాయి.

**పర్యవేక్షణ లేకపోవడం ఏ ప్రధాన కారణం**

క్యాజువాలిటీ పరిధిలో సాగుతున్న అత్యంత దౌర్భాగ్యమైన ఈ పరిస్థితికి కారకులైన వారి సంగతులు తెలియని వారు ఉండరు. నిత్యం రద్దీగా అనేక ఇబ్బందులతో పనిచేస్తున్న వారికి సంబంధించి పూర్తిస్థాయిలో వసతులను సౌకర్యాలను కల్పించాల్సిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఇక్కడ పాలనంత పూర్తిగా గాడి తప్పింది. అసలు ఇక్కడ ఏమి జరుగుతుందో తెలియని సంతు గత కొన్ని నెలలుగా కొనసాగుతూనే ఉంది. ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకు వెళ్లిన కనీసం పట్టించుకునే వారు కూడా లేకపోవడంతో ఈ మొత్తం వ్యవహారం సాగుతూనే ఉంది. దీనికి ముగింపు ఎవరు ఇస్తారు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తమపై ఎలాంటి చర్యలు వస్తాయో అంటూ భయపడుతూ హౌస్ సర్జన్లు విధులు నిర్వహిస్తున్నారు. కనీసం వారు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో కూడా ఉన్నారు.



## మానవత్వం మరిచిన రక్త సంబంధీకులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం ఐఎంఎం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహబూబ్ బాషా మాజీ కార్పొరేటర్ పావురాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. మానవత్వం మరిచిన రక్తసంబంధీకులు సమాజంలో మనిషి బ్రతికున్నప్పుడు నాది నీది అని అంటాము మనిషి ప్రాణాలు పోయినప్పుడు ఏది తీసుకు వెళ్ళలేము బ్రతికున్నన్నాళ్ళు తోడునీడగా సహాయం చేయకపోయినా మరణించిన తర్వాత వారి కడచూపు అంత్యక్రియలు చేయాల్సిన బాధ్యత మనుషులది. మానవత్వం ఉన్న మనుషులు కుల మతాలకతీతంగా ఎవరు మరణించిన మానవజాతి అంతా ఒకటే అని ఒకరినొకరు సహాయం చేయాలి. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ దాదు బాషా బషీర్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల జడ్జిస్ శిక్షణ శిబిరం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరములో రాష్ట్ర స్థాయి యోగసన పోటీలకు గాను జడ్జిస్ శిక్షణ శిబిరము నేటి నుండి 19 వరకు వేమన టెలిఫోన్ భవన్ లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాజాశేఖర రెడ్డి, జిల్లా కార్యదర్శి మారుతీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు.అర్హత కలిగిన యోగ శిక్షకులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చనని తెలిపారు. రాష్ట్ర యోగసన స్పోర్ట్స్ అధ్యక్షులు రాధికా, ఉపాధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి అనిల్ కుమార్ మొదలుగు . యోగసన భారత్ అనే జాతీయ స్థాయి సంస్థ నిర్దేశం ప్రకారం కోడ్ అఫ్ రూల్స్ లో శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. జిల్లా లో ఆసక్తి గల యోగ మాస్టర్స్ చేరుటకు దివాకర్ ను సెల్ నెం. 9963028694 లో సంప్రదించవచ్చునని తెలిపారు.

## పురాతనమైన వేప చెట్టు తొలగింపు..



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి మండలం గంటాపురంలో పురాతమైన వేప చెట్టును తొలగించారు. గ్రామ సమీపంలో పెద్దబావి వద్ద బుచ్చమ్మ తల్లి అమ్మవారి విగ్రహాలు ఉండడంతో ప్రస్తుతం బత్తలపల్లి చుట్టూ బైపాస్ లైను ఏర్పాటు చేయడంతో ఆ రోడ్డు మధ్యలో అమ్మవారి విగ్రహాలు ఉండడంతో వాటిని పక్కకు ఏర్పాటు చేస్తు న్నారు. అయితే దాదాపు రెండు తరాలుగా ఎంతో పురాతమైన వేపచెట్టు తొల గించారు. ప్రస్తుతం అమ్మ వారిని సమీపంలో ఏర్పాటు చేస్తామని ఆలయ సభ్యులు పేర్కొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని సమస్యలు తీర్చండి..

### - కళ్యాణదుర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఇరు పార్టీలు ఎవరు గెలిచినప్పటికీ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా దళిత ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం కోరుకుంటుంది. ఏది గెలిచినప్పటికీ కళాదుర్గం అభివృద్ధిని కోరుకోవాలని అయితే ఎన్నికల నిమిత్తం అన్ని రకాల పార్టీలకు అతీతంగా పని జరిగినప్పటికీ అయితే వర్ని కాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం దుర్గాన్ని అభివృద్ధి బాటలో పైనుంచి దిశంగా తీసుకోవాలని దళిత కళ్యాణదుర్గం నియోజకవర్గం కోరుతున్నామని ఈ సందర్భంగా ఓ పత్రిక ప్రకటనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం దళిత సంఘ నాయకులు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇమ్యునైజేషన్‌ను జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఒడిసి-1 ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా నాగేంద్ర నాయక్ తనిఖీ చేశా రు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన వయోజన క్షయ టీకా కార్యక్రమమును పరిశీలిస్తూ తనిఖీల్లో భాగంగా ఓడిసి ఆరోగ్య ఉప కేంద్రంను సందర్శించారు. శరీరంలో కేలరీల లోపం వలన అలాగే క్షయ వ్యాధిగ్రస్తుల నుండి నోటి తుంపర్లతో గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి ఈ వ్యాధి వ్యాపిస్తుందని, మూడు రోజుల నుండి జ్వరం రావడం, దగ్గినప్పుడు రక్తపు చారలతో కూడిన గల్ల పడడం, పక్కటెము కలు నొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం ఈ వ్యాధి లక్షణాలు కాగా నివారణలో భాగంగా నిర్వహించే ఈ నూతన వయోజన క్షయ టీకా కార్యక్రమం ను అర్హులైన 60 సంవ త్సరముల వయసు దాటిన వారు, చక్కెర వ్యాధిగ్రస్తులు, పొగ తాగువారు, శరీర ద్రవ్యరాశి 18 కన్నా తక్కువ ఉన్నవారు, టీవీ రోగులతో సన్నిహితంగా ఉన్నవారు ఈ టీకా అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తనిఖీ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను, ప్రగతి సూచికలను పరిశీలించి



సంతృప్తి వ్యక్తం చేస్తూ టీకా కార్యక్రమం సంపూర్ణ విజయ వంతం కావడానికి పలు జాగ్రత్తలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సమా చార శాఖ అధికారి బాబా ఫక్రుద్దీన్, జిల్లా నర్సింగ్ అధికారిణి వీరమ్మ, వైద్యాధికారులు డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, ఆరోగ్య పర్యవేక్షకులు విజయ కుమారి, మురళి, ల్యాబ్ టెక్నీషియన్ నరేంద్ర, ఫార్మాసిస్ట్ వరలక్ష్మి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు నాగవేణి, బషీర, రాధ, అంజలి పాల్గొన్నారు.

# పోలీసుల వైఫల్యంతోనే వైసిపి నాయకులపై దాడి

### - తాడిపత్రి గొడవలపై ప్రత్యేక విచారణ జరిపించాలి - వైసీపీ లీగల్ సెల్ నాయకుల డిమాండ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తాడిపత్రిలో మే 13న పోలింగ్ రోజు, అనంతరం జరిగిన ఘర్షణలో వైసిపి నాయకులపై టిడిపి నాయకులు కార్యకర్తలు చేసిన దాడులను అరికట్టడంలో పోలీసులు వైఫల్యం చెందారని వైసీపీ లీగల్ సెల్ నాయకులు సుధింద్రనాథ్, ఉమాపతి, సత్యనారాయణ రెడ్డి, గౌరీ నాగన్నలు విమర్శించారు. గురువారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాడిపత్రిలో జరిగిన టిడిపి, వైసిపి నాయకులు కార్యకర్తలు మధ్య జరిగిన గొడవల్లో కొందరు పోలీస్ అధికారులు టిడిపికి అనుకూలంగా వ్యవహరించారని విమర్శించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లోకి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చొరబడి ఇంట్లో ఫర్నిచర్ ను, తలుపులను, కంప్యూటర్లను ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ తీసుకెళ్లారని ధ్వజమెత్తారు. పోలీసులకు దాడుల విషయం తెలిసిన ఎందుకు నిలవరించలేకపోయారని ప్రశ్నించారు. టిడిపి నాయకుల దాడుల్లో పలువురు వైసిపి నాయకులు తీవ్రంగా




గాయపడి చికిత్స పొందుతున్నారని, పలువురి పై కేసులు కూడా పెట్టారని విమర్శించారు. దాడులను అరికట్టడంలో ఇఫలమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తాడపత్రి ఘటనలపై ప్రత్యేక టీం ద్వారా సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పెరిగిన పోలింగ్ ఎవరికి లాభించునో..!

### -ధర్మవరం నియోజకవర్గ ఓటింగ్ శాతంపై చర్చలు

ధర్మవరం మేజర్ న్యూస్ : పట్టు కేంద్రమైన ధర్మవరం నియోజకవర్గంలో ప్రతిసారి ఓటింగ్ శాతం పెరగడంతో ప్రస్తుతం ఏ నోట విన్నా అదే చర్చ జరుగుతోంది. దీంతో ఇరు పార్టీల్లోనూ గుబులు రేగుతుండగా పైకి మాత్రం పెరిగిన పోలింగ్ శాతం తమకు అనుకూలంగా ఉందంటూ పైకి మాత్రం చెబుతున్నారు. 2014 నుంచి 2024 వరకు అంటే మూడుసార్లు సార్వత్రిక ఎన్నికలు జరగగా ప్రతిసారి ఓటింగ్ శాతం రెండు శాతం పైగా పెరుగుతూ వస్తోంది. అయితే పెరిగిన ఓటింగ్ శాతాన్ని ఒకసారి అవకతం చేసుకుంటే ఓటింగ్ శాతం పెరిగినప్పుడల్లా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్పు కనిపించడం చూస్తుంటే ఈసారి కూడా అదే మార్పు వస్తుందా అన్న ఆందోళన అధికార పార్టీలో వ్యక్తం అవుతోంది. 2014లో 84.5 శాతం ఓటింగ్ నమోదు కాగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోగా స్థానికంగా కాంగ్రెస్ చెందిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా ఓటమిపాలు కావాల్సి వచ్చింది. 2019లో 86.50 శాతం ఓటింగ్ నమోదు కాగా తెలుగుదేశం ప్రభుత్వం ఓడిపోయి ప్రతిపక్షంలోకి వెళ్ళగా స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న గోనుగుంట సూర్యనారాయణ ఓటమిపాలయ్యారు. తాజాగా 2024 ఎన్నికలలో ఏకంగా 88.83 శాతం పోలింగ్ నమోదయింది. గత 2019 ఎన్నికను పోలిస్తే ఈసారి 2.33 శాతం ఓటర్ నమోదు శాతం పెరిగింది. వీటిని బట్టి చూస్తే



ఇప్పుడు కూడా ప్రభుత్వం మార్పు తప్పదా అన్న ఆలోచనలు ప్రతి ఒక్కరిలో మెదులుతోంది. ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పోటీ చేయగా ఎన్డీఏ కూటమి తరపున బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ బరిలో నిలిచారు. పోలింగ్ సరళి ఓటర్ నమోదు శాతం పెరగడంతో గతం పునరావృత్తమవుతుందోనన్న ఆందోళన అధికార పార్టీ నేతల్లో గుబులు రేగుతోంది. ఏకంగా 2.33 శాతం ఓటింగ్ పెరగడం చూస్తుంటే ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతాలు ఇచ్చినట్లు అవుతుందని పలువురు వైసీపీ నాయకులు అంతర్గత చర్చల్లో మాట్లాడుకోవడం విశేషం.



ప్రభుత్వంతో పాటు స్థానికంగా ఎమ్మెల్యే మార్పు తత్యమా అన్నది నియోజకవర్గ వ్యాప్తంగా పలువురులో చర్చలు. జరుగుతున్నాయి. కౌంటింగ్ వరకు ఏ హొటల్ లో చూసిన ఏ రచ్చబండ వద్ద విన్న ప్రస్తుతం ఎన్నికల సరళిని బేరీజు వేసుకుంటూ ఆ ప్రాంతంలో లేదా మండలంలో ఆ పార్టీకి అధికంగా వచ్చాయి మరో మండలంలో మరో పార్టీకి ఓటర్లు ఆదరించారంటూ లెక్కలు వేసుకోవడంలో ప్రజలు నిమగ్నులయ్యారు.

# ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ డెంగ్యూ దినోత్సవం వైద్యులు, సిబ్బంది ఘనంగా నిర్వహించుకున్నారు. తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ మాధవి,డాక్టర్ సురేష్ నాయక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టనములో పలు కూడలిలో ఫ్లెక్సీలు చేతపట్టుకొని, ర్యాలీ నిర్వహిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఆర్తో వైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ వల్ల ఈ వ్యాధి వస్తుందని ఇది మనిషి నుండి మరో మనిషికి ఏడిఏస్ ఈజిప్ట్ దోమల ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. ఆడ ఏడిఏస్ ఈజిప్ట దోమ కాటు ద్వారా ఈ డెంగ్యూ వ్యాధి వస్తుందని తెలిపారు. ఈ జాతి దోమ పైన నల్లటి, తెల్లని చారలు ఉండటం వలన దీనిని టైగర్ దోమ అని కూడా పిలుస్తారని తెలిపారు. ఈ దోమలు ఇంటి లోపల ఆవరణములో ఉంటాయని, పగటిపూట మాత్రమే కుడుతాయని తెలిపారు. దోమలోనే కాకుండా దోమ మంచినీటి లో గుడ్లను పెడుతూ, గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుందని త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. ఇక డెంగ్యూ వ్యాధి లక్షణాలలో ఆకస్మికంగా తీవ్రమైన జ్వరము,తలనొప్పి రావడం, కండరాలు, కీళ్ల నొప్పులు, శరీరములో ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ల నుండి రక్తస్రావం, అధికంగా దాహం వేయుట, నోరు ఎండిపోవుటాలంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. డెంగ్యూ వ్యాధి డెంగీ జ్వరంగా, డెంగీహి మరేజు జ్వరంగా, డెంగీ షాక్ షింద్రోమ్ గా వస్తుందని తెలిపారు. డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమ కాటు తర్వాత మూడు నుండి 14 రోజులలో డెంగ్యూ వ్యాధి వస్తుందని, తదుపరి సాధారణంగా 80 శాతం మందికి దానంతట అదే తగ్గిపోతుంది అన్నారు. డెంగీ జ్వరం నిర్ధారించడానికి మొదటి వారంలో ఎన్ఎస్ 1, రాపిడ్ కిట్ తో ప్రిజం పిటీవ్ పరీక్షలు పీహెచ్సీ మొదలుకొని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందిస్తారని తెలిపారు. రెండవ వారంలో వ్యాధి తీవ్రతను బట్టి ధ్రువీకరణ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 సెంటినల్ సెంటర్స్ లలో చికిత్సలు అందిస్తారని తెలిపారు. ఈ పరీక్షల్లో ధ్రువీకరించి తేనే అది డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ అవుతుందని తెలిపారు. ఒకవేళ ఈ వ్యాధికి ప్లేట్లెట్ ఎక్కించవలసి వస్తుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ఈ డెంగ్యూ వ్యాధి షోకే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి లోపల ఇంటి ఆవరణలో మూత లేకుండా నీళ్లు నిలువ ఉంచరాదని, వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి అని అనుమానం వచ్చిన వెంటనే ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కావున ప్రజలు దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు



# డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ, మానవహారం



**గోరంట్ల, మేజర్ న్యూస్** గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కో లొకేటెడ్ రోజు జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని వైద్యాధికారి డాక్టర్ శృతి మరియు వాసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ మరియు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రధానంగా దోమల నివారణ కోసం ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. టైగర్ దోమ వల్ల డెంగ్యూ జ్వరం వెంటనే వస్తుందని ఇంటిలో మంచినీటి తొట్టెలు ప్రతి శుక్రవారం శుభ్రం చేయాలన్న టైర్లు కొబ్బరి చిప్పలు మంచినీటి కుంటలు ఉన్నచోట ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమల నివారణ కోసం వేప పొగ వేయాలని, దోమల లార్వా నిర్మూలించాలని అవగాహన కల్పించారు.

దోమల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసు కుంటేనే సీజనల్ వ్యాధుల నుండి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి టివి రమణ, పీహెచ్ఎల్ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్లు సువర్ణాదేవి, రసూల్, ఏఎం ్ఎంలు, ఎమ్ఎల్హెచ్పి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు అక్రమ

# అడ్మిషన్ల ప్రచారాలను అడ్డుకోండి

**- ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ముందస్తు అక్రమ అడ్మిషన్ల ప్రచారాలను అధికారులు అడ్డుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో గల మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మంజుల నరేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని నైరా ఎరిడేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, విద్యా నిబంధన జీవో నెంబర్-1 పాటించకుండా ఇష్టరాజ్యంగా అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు. ఆకర్షించేలా ఉండే కరపత్రాలను విద్యార్థుల ఇళ్లకు పంపిణీ చేస్తూ ముందుగానే వేలకు వేలు ఫీజులు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. బిల్డింగ్ పూర్తి కాకముందే బిల్డింగ్ ఉన్నది అని చెప్పి సరైన వసతులు లేక అన్ని వసతులు ఉన్నాయని నమ్మించి మోసం చేయడం దారుణమని తెలిపారు. పై తెలిపిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీజీ టీకా

# ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది

**- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బీసీజీ టీకా ఆరోగ్యానికి ఉపయోగ పడు తుందని డిప్యూటీ డిఎంహె చ్వో డాక్టర్ సిల్వియా సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోతుకుంట గ్రామంలో గురువారం జరిగిన టీకా కార్యక్రమాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎటువంటి దుష్పరిమాణాలు ఉండవని తెలిపారు. అంతేకాకుండా ఈ టీకా వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో టీబీ వ్యాధి రాకుండా నివారించవచ్చునని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో వచ్చిన రోగులకు అవగాహనను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జైతుంబి, పోతుంటాయి హెచ్ డబ్ల్యు సి-వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వన్‌బి కోసం రైతుల ఇక్కట్లు

**-తాసిల్దార్ కార్యాలయంలో కిక్కిరిసిన రైతులు**

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** రైతులకు పంట రుణాలు నవీకరణ సామయం కావడంతో ఆర్ ఓ ఆర్ వన్ బి కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని రైతులు వాపోతున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వచ్చిన రోజు నుండి వన్ బీలు సక్రమంగా రాకపోవడంతో అధికారులు నవీకరణ కోసం పాటుపడుతున్నారు. అయితే ప్రస్తుతం పోలింగ్ పూర్తయిన కూడా వన్ బిలు ఇప్పటికి కూడా అంతర్జాలంలో రాకపోవడంతో మీసేవ, సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నారు అయితే తహసిల్దార్ డిజిటల్ సిగ్నేచర్ కాకపోవడంతో తహసిల్దార్ కార్యాలయం దగ్గరకు వెళ్లి అధికారుల కోసం వేచి చూస్తున్నారు ఇప్పటికే బత్తలపల్లి లోని తహసిల్దార్ కార్యాలయం ముందర కర్షకులు ధర్నా చేసిన సంగతి కూడా తెలిసిందే ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే రైతులకు ఇబ్బంది లేకుండా ఆన్లైన్లో వన్ బీ లు వచ్చే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.



# భక్తుల సందడితో పూజలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మంత్రాలయ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో గురువారం నాడు భక్తుల సందడిలో అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాఘవేంద్రుని మూలవిరాట్ విగ్రహానికి పట్టు పంచలతోను, రుద్రాక్ష మాల, వివిధ పూలమాలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో పూజలను నిర్వహించారు. తదుపరి రాఘవేంద్రుని గానములను భక్తాదురు పాడారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అరుణాచలం

# పుణ్యక్షేత్రమునకు ప్రత్యేక బస్సు

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నుండి ఈ నెల 23వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం, గిరి ప్రదర్శన, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఆదాయానికి ప్రయాణికులే దేవుళ్ళు అని, ప్రయాణికుల సమస్యలను పరిష్కరించుట మా ధ్యేయము అని తెలిపారు. అరుణాచలం వెళ్లేందుకు రానుపోను 1400 రూపాయలు ఛార్జీ ఉంటుందని తెలిపారు. దర్శనానికి వెళ్లవలసిన భక్తాదులు ఆన్లైన్లో కానీ, బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో కానీ, బస్సులో తమ షీట్లను రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. "భగవంతుని సేవలో భక్తులు-భక్తుల సేవలో ఆర్టీసీ" ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ ఆదాయానికి సహకరించాల్సిందిగా వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 6303151302 గాని 9959225859 గాని సంప్రదించాలని తెలిపారు.

## బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమం - క్షయ వ్యాధి నివారణ లక్ష్యం



కదిరి, మేజర్ న్యూస్ : క్షయ వ్యాధిని నివారించుట కొరకు పెద్దవారికి అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ గురువారం నుంచి ప్రారంభం జరిగిందని, ప్రతి గురువారం బిసిజి వాక్సినేషన్ రోజుగా 12 విడతలు గా మూడు నెలలు, నె లకు నాలుగు రోజులు వ్యాక్సిన్ వేస్తారు. ఈ కార్యక్రమా న్ని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శివ శంకర్ రావు సందర్శించడం జరిగింది. మాట్లాడుతూ క్షయ 2025కల్లా పూర్తిగా నివారించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. కదిరిలో రెవెన్యూ కాలనీ సచివాలయాన్ని, అడపాల వీధి సచివాలయంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఇందులో రోజుకి 70 మందికి వేయాలి అని సూచిస్తూ ప్రతి ఒక్క రిని ఆన్లైన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, సత్యసాయి జిల్లా డిఎంహెచ్వో ఆఫీస్ ఎస్ఓ కళాధర్, సిహెచ్ అశ్వర్థ కుమార్ రెడ్డి, టిబి సూపర్వైజర్ శ్రీనివాసులు, మురళీధర్ రెడ్డి, అజీజ్, దేసేనాయక్ పాల్గొన్నారు.

## 19న మండల సర్వసభ్య సమావేశం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 19న ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మం డల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమా లతో పాటు, సంక్షేమ కార్యక్రమాలుపై చర్చించినట్లు ఆయన తెలిపారు. మండలం లోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికా రులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ కోర్సులు ప్రారంభం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల (ఇంగ్లీష్ మీడియం) 2024 25 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్ కోర్సులు ప్రారంభి స్తున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపిసి లలో విద్యార్థులకు అడ్మిషన్లు చేర్చు కోవడం జరుగుతుం దని, జూన్ 1వ తేదీ నుండి తరగతులను ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. మండలంలోని పరిసర ప్రాంతాల వాసులు జూనియర్ కళాశాల తమ పిల్లలను చేర్చవచ్చని వివరించారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 738258 4063, 944144 5756 సంప్రదించాలని కోరారు.

## దోమ తెరలను వాడదాం... దోమకాటు నుండి రక్షణ పొందుదాం

### - వైద్యాధికారిని అపర్ణ

అమడగూరు, మేజర్ న్యూస్ : జాతీయ డెంగ్యూ దినోత్సవం సంద ర్భంగా మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం పై అవగాహన సమావేశం నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త లను తెలియజేశారు. ఈ-డీస్ దోమ కాటు వలన వచ్చే ఈ వ్యాధి అత్యంత ప్రమాద కరమన్నారు. అందుకే ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పా టుచేసి పలు నినాదా లతో డెంగ్యూ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు.దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదు, దోమ తెరలను వాడండి, దోమకాటునుండి రక్షణ పొందండి. దోమకాటు పెను ప్రమాదానికి ముప్పు నిల్వ నీరు - దోమలకు అవాసాలు. ప్రతి శుక్రవారం - డ్రై డే పాటించండి. పరిస రాల పరిశుభ్రత - ప్రతి ఒక్కరి బాధ్యత తదితర నినాదాలు చేశారు. కార్యక్రమంలో సి. హెచ్. ఓ. ఫకృద్దీన్, సూపర్ వైజర్లు ఇర్ఫాన్ బాషా, నాగమ్మ,,స్టాఫ్ నర్సు రేవతి,ల్యాబ్ టెక్నీషియన్ గాయత్రి, ఫార్మశీ ఆఫీసర్ రాము నాయక్, ఏ. యన్. యమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం - వైద్య సిబ్బంది ర్యాలీ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** సమాజ భాగస్వా మ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించ వచ్చు అని ఇందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భాను ప్రకాష్ పేర్కొన్నా రు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. వాతావరణంలో వచ్చే మార్పు ల వల్ల, కాలానుగు ణంగా వ్యాప్తి చెందే వ్యాధులలో డెంగ్యూ వ్యాధి అతి ప్రమాద కర, ప్రాణాంతకమైనది అని పలు సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం వలన ఈ వ్యాధిని నివారించ వచ్చని తెలిపారు. టైగర్ దోమగా కూడా పిలువబడే ఒక రకమైన దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని పరిసరాల అపరిశు భ్రత ముఖ్య దోహద కారకం కాగా నిలువ ఉండే మంచినీరు, వర్షపు నీరు, ఇళ్లలోని వాడకంలో లేని రోలు, రబ్బరు టైర్లు, టెంకాయ చిప్పలు, పాత డబ్బాలు, కుండలు మొదలగు వాటిలో నిలువ ఉండే వర్షపు మంచినీటిలో ఈ దోమలు గుడ్లు పెట్టి అనంతర పరిణామం లో పెద్ద వైన దోమలు అనారోగ్య వంతుని కుట్టి తిరిగి ఆరోగ్య వంతులను కుట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుం దని తెలిపారు. వైద్యాధి కారి డాక్టర్ కమల్ రోహిత్ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలలో ముఖ్యంగా ప్రాథమిక దశలో విపరీత తల నొప్పితో కూడిన జ్వర ము, రెండవ దశలో శరీరంపై నీలిరంగు దద్దులు, మూడవ దశలో మెదడులోని రక్తనాళాలు చిట్లి రక్తంలోని ప్లేట్లెట్స్ మోతాదు విపరీతంగా వేగంగా తగ్గి డెంగ్యూ హేమరేజ్ లక్షణంతో చనిపోవడం జరుగు తుందని కనుక పరిస రాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రైడే నియ మాలు పాటిస్తూ నీటి నిలువ లను తొలగించడంలో సామాజిక చైతన్యం పెంపొందించుకొని అందరూ భాగస్వాములైనప్పుడు ఈ డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. తదుపరి డెంగ్యూ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ , కూడలి నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యర్థాలతో నిండుతున్న మద్దిలేరు వాగు

### - కంపు కొడుతున్న ప్రాంతం - పట్టించుకోని మున్సిపల్ పాలకులు, అధికారులు



కదిరి, మేజర్న్యూస్ : పట్టణంలో శ్రీమత్ ఖాద్రీలక్ష్మినరసింహస్వామి ఆలయానికి కూత వేటు దూరంలో ఉన్న మద్దిలేరు వాగంతా ప్రస్తుతం వ్యర్థాలతో నిండి కంపు కొడుతోంది. పట్టణ వాసులు తమ ఇళ్లలోని చెత్తను, ఆపై చికెన్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలను తీసుకొచ్చి వాగులో పడేయడంతో వాగంతా కంపు కొడుతోంది. కారణంగా వాగంతా పాస్టిక్ కవర్లతో నిండిపోతోంది. ఓ వైపు కాలువను కొందరు ఆక్రమించుకోవడం, మరో వైపు వ్యర్థాలను వాగులో పడేసిన కారణంగా వాగంతా పూడిపోతోంది. కర్నాకట ప్రాంతం నుంచి లక్ష్మినరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు స్వామి దర్శనం కంటే ఈ దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా పట్టణం లోని చెత్తను సైతం కొందరు మున్సిపల్ కార్మికులు సైతం చెత్తను పడేస్తున్నారని ఆ ప్రాంత వాసులు ఆరోపణగా ఉంది. వాగులోకి చెత్తను పడేసేవారిపై చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ సిబ్బందినే వారే పడేస్తుండడంపై పట్టణ వాసులు తీవ్ర విమర్శలు విన్పిస్తున్నాయి. మద్దిలేరు వాగు ఆక్రమణ కారణంగా భారీ వర్షం వస్తే..మద్దిలేరు వాగు ఆనుకొని ఉన్న ఇళ్ల వాసులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉండడంతో పాటు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఇల్లు సైతం కొట్టుకుపోవడం జరిగింది. ఓ వైపు వాగును ఆక్రమించుకొంటున్నా కూడా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టలేదని ఆ ప్రాంత వాసుల ఆరోపణగా ఉంది. ఆక్రమణ, వ్యర్థాలు పడేస్తున్న విషయాన్ని మున్సిపల్ అధికారులు, పాలకులు దృష్టికి పలు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు తీసుకెళ్లినా కూడా చర్యలు చేపడుతాము అని చెబుతారే తప్పా పట్టించులేదన్న విమర్శిలు విన్పిస్తున్నాయి. హిందూపురం రోడ్డుకు, వాగుకు మధ్యలో కంచెను ఏర్పాటు చేస్తే ఈ వ్యర్థాలు వేసే అస్కారం ఉండదని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి వాగులో వ్యర్థాలు పడేయకుండా చర్యలు చేపట్టడంతో పాటు, కంచెను ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## సత్ప్రవర్తనతో మెలగండి..

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని గజ్జల వాండ్లపల్లి గ్రామం నందు గురువారం కదిరి రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై కృష్ణవేణి ఆధ్వర్యంలో జైలు నుండి బెయిల్ పై వచ్చినటువంటి జీవిత ఖైదీలు వచ్చిన నేపథ్యంలో గురువారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. కడప జైలు నందు ఫ్యాక్షన్ కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నటువంటి ముద్దాయిల తల్లి మాతృవియోగం చెంద డంతో దిన కార్యక్ర మాల నిమిత్తం వారం రోజులు బెయిల్ పైన స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రవర్తన నియమావళి పై ముద్దాయిలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది శీన, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## టైగర్ దోమతో డెంగ్యూ వ్యాధి సోకే ప్రమాదం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రాణాంతకమైన డెంగ్యూ జ్వరం పగలు కుట్టే టైగర్ దోమ వలన సోకుతుందని సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. గురువారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న ముష్టూర్ లో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. పగటిపూట కుట్టే దోమ వలన డెంగు జ్వరం సోకుతుందని సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, కీళ్లు కండరాల నొప్పులు, కంటి లోపల ఎర్రగా మారి కనుగొడ్డు అటు ఇటు తిప్ప లేకపోవడం, శరీరం మీద ఎర్రటి దద్దర్లు ఏర్పడడం లాంటివి డెంగ్యూ లక్షణాలుగా గుర్తు చేశారు. వ్యాధికి సరైన వైద్యం అందకపోతే ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు. ఇలాంటి వ్యాధికారక దోమలు మంచినీటిలో గుడ్లు పెట్టి దోమలుగా వ్యాప్తి చెందుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా వాటి నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఆరోగ్య కార్యకర్త ముకుంద, ఏఎన్ఎం పద్మావతి, హేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూర్య ప్రభ, చంద్ర ప్రభ వాహనాలలో

# దర్శనమిచ్చిన చెన్నకేశవ స్వామి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు (11రోజులు) ఆలయ ఈవో వెంకటేశులు, ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో రెండవ రోజు బుధవారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ,చక్రధర్ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారికి తొలిత పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంలో ఆశీనులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ, ఉభయ దాతలు, భక్తాదులు రతాన్ని లాగి ప్రారంభించారు. పట్టణంలోని భక్తాదులకు ఆయా వాహనాల ద్వారా దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా గుద్దుటి నారాయణప్ప, బండ్లపల్లి వెంకట జయప్రకాష్, అంబటి సతీష్ కుమార్, కట్టా భాగ్యమ్మ అండ్ సన్స్, అన్నము లక్ష్మీనారాయణ, అన్నఎం మల్లికార్జున, ఫణికుమార్ షర్మిల అండ్ సన్స్, జింక చిన్న కంబయ్య, నాగసుబ్బమ్మ అండ్ సన్స్, కోటం రవీంద్రనాథ్ బాబు అండ్ సన్స్, డిఎన్ఎమ్ సుందరేషన్ అండ్ సన్స్, వెంకటేశ్వర ప్రసాద్, కీర్తి శేషులు రామాయణం గోపాలకృష్ణయ్య సన్స్, గుద్దుటి నారాయణప్ప, సౌందర్యలహరి, పంచాంగం సరసా దత్త మూర్తి లు వ్యవహరించారు. అనంతరం దాతల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థ ప్రసాదాలతో పాటు దాతలను ఘనంగా రథోత్సవ కమిటీ దాశెట్టి సుబ్రహ్మణ్యం సత్కరిం చారు. అనంతరం రథోత్సవ కమిటీ, అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికి అన్ని సౌకర్యాలు కూడా కల్పించి వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామివారిని ఊరేగించడం జరిగిందన్నారు. ఈ ఊరేగింపులో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పురాళ్ల పుల్లయ్య బృందం అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరువైన 'మామిడి'.. పంటలేక రైతులు దిగాలు..

### - పెట్టుబడి కూడా రానివైనం - లక్షల్లో నష్టపోయామంటున్న మామిడి రైతులు



కదిరి, మేజర్న్యూస్ : వేసవి కాలమంటేనే తియ్యదనమిచ్చే మామిడి కాయలను తినాలన్న కోరిక ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. అయితే ఈ ఏడాది మామిడి ఖాత కరువైంది. పూత రాక ముందే రైతులు మామిడి తోటలను లక్షల వెచ్చించి కొనుగోలు చేయడంజరిగింది. సరిగా పూత వచ్చే సమయంలో తోటలు రోగాల బారిన పడడంతో పూత రాలిపోవడం జరిగింది. అరకొర కూడా కాయలు లేవని, లక్షలు పెట్టిన కొనుగోలు చేశామని, పెట్టుబడి రాక తీవ్రంగా నష్టపోయామని మామిడి రైతులు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం మామిడి తోటల కారణంగా ఎంతో కొంత ఆదాయం వచ్చేదని, ఈ ఏడాది పూర్తిగా నష్టపోయామని మామిడి రైతులు వాపోతున్నారు. మామిడి తోటకు పురుగు మందులు కొట్టిన డబ్బులు కూడా రాలేదని పలువురు రైతులు వాపోతున్నారు. కదిరి ప్రాంతంలో అత్యధిక మంది రైతులు మామిడి రైతులు కలిగివున్నారు.

మామిడి కాపు కరువైయ్యాయని, పెద్ద పెద్ద తోటలున్నా కూడా ఇంటిలోని పిల్లలకు కూడా ఒక్క కాయ లేకుండా పోయాయని తోట యజమానులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు తాము ఎప్పుడూ చూడలేదని తోట యజమానులు సైతం వాపోతున్నారు. ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి పోవడం జరిగిందని, కాయలు కాస్తాయన్న నమ్మకంతో బోర్లలో నీరు ఇంకిపోయినా కూడా మళ్లీ ల క్షలు వెచ్చించి బోర్లు వేశామని.. ఎంత పెట్టుబడి పెట్టామో అంతా నష్టపోయామని యజమానులు పేర్కొంటున్నారు. ఓ వైపు పంటలు రాక.. పండ్లతోటలు ఆదుకొంటా యనుకొంటే వాటితో సైతం నష్టాలే మిగిలాయని పలువురు మామిడి తోటల యజమానులు తెలిపారు.

# తాడిపత్రి అల్లర్ల ఘటనల్లో 91 మందికి 14 రోజుల రిమాండ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తాడిపత్రి అల్లర్లకు సంబంధిం చిన ఘటనలో మొత్తం 91 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని గురువారం ఉదయం తాడిపత్రి నుండి ప్రత్యేక వాహనాల్లో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఉరవకొండ కోర్టుకు తీసుకెళ్లి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఇరుపార్టీలకు చెందిన కార్యకర్తలను కోర్టులో ప్రవేశపెడుతున్న సమయంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు వీరికి 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరుపార్టీలకు చెందిన 91 మందిని కడప సెంట్రల్ జైలుకు, లేదా అనంతపురం రెడ్డిపల్లి జైలుకు తరలించే అవకాశం ఉంది. ఈ ఘటనలో 37 మంది వైసీపీ కార్యకర్తలు ఉండగా, 54 మంది టీడీపీ కార్యకర్తలు ఉన్నారు. మొత్తం అందరిని జిల్లా జైలుకు తరలిస్తే సమస్యలు, ఘర్షణలు తలెత్తే అవకాశాలు ఉంటాయనే నేపథ్యంలో పోలీసులు ఏ జైలుకు తీసుకెళ్లాలి అనే దానిపై చర్చిస్తున్నారు. ప్రస్తుతం ఉరవకొండ కోర్టు వద్దే ఉన్న వీరిని మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు అనంతపురం లేదా కడపకు జైలుకు తీసుకెళ్తామని పోలీసు వర్గాలు తెలిపాయి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, బుక్కపట్నం, పుట్టపర్తి రూరల్,
కొత్త చెరువు

### స్ట్రాంగు రూంల వద్ద నిరంతరం

# అప్రమత్తంగా ఉండండి..

### - జేఎన్టీయు స్ట్రాంగు రూంల గార్డులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని ఈవిఎంలను భద్రపరిచిన జెఎన్టీయు స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజులు ఆదేశించారు. జెఎన్టీయు స్ట్రాం గు రూంలను ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్పతో కలిసి ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో జిల్లాలో ఈనెల 13న జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పోలింగ్ కు సంబంధించిన ఈవిఎం లను అత్యంత సెక్యూరిటీ నడుమ స్థానిక జెఎన్టీయులో భద్రపరిచారు. మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఈ స్ట్రాంగు రూంల వద్ద సాయుధ పోలీసులచే గార్డులు నిర్వహిస్తూ నిరంతర భద్రత (24./7) కల్పించారు. అంతేకాకుండా స్ట్రాంగు రూంల పరిసరాలలో ఫుట్ పెట్రోలింగ్, వజ్ర వాహనం ద్వారా గస్తీ కొనసాగిస్తున్నారు. సి.సి కెమేరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. కౌంటింగు ముగిసే వరకు పటిష్ట భద్రత కొనసాగించాలని డీఎస్పీలు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందిని ఆదేశించారు.

